
మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ

నర్మెట, మార్చి 19: బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నీరటి సుధాకర్ తండ్రి నీరటి ఆగయ్య(101) మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, నాయకులు గద్దల నర్సింగరావు, ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, రామిని శివరాజు పాల్గొన్నారు.

గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చి దిద్దాలి

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో మల్లికార్జున్

బచ్చన్నపేట, మార్చి 19 : మండలంలోని అలీంపూర్ గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా మార్చాలని ఎంపీడీవో మల్లికార్జున్ సూచించారు. బుధవారం యాప్ ఇన్స్‌పెక్షన్ నిర్వహించి పంచాయతీ రికార్డులలను పరిశీలించారు. పల్లెప్రకృతివనం, శ్మశానవాటిక, డంపింగ్‌యార్డు, టీకేపీ, నర్సరీని సందర్శించారు. అనంతరం గ్రామంలో తాగునీటి సమస్య, పారిశుద్ధ్య నిర్వహణ, వీధిదీపాల నిర్వహణపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నిధుల వినియోగంపై యాప్‌లో పొందుపరుస్తున్నామన్నారు. జనన, మరణాలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల్నె రేవతి గౌడ్, కారోబార్ మురళి పాల్గొన్నారు.

జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

రఘునాథపల్లి/జనగామరూరల్/కొడకండ్ల, మార్చి 19: జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెట్టాలని మాజీ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై ఈ నెల 21న కలెక్టరేట్ వద్ద నిర్వహించే మహాధర్నా వాల్ పోస్టర్లను బుధవారం రఘునాథపల్లిలో ఆవిష్కరించారు. లక్ష్మయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన వాగ్దానం మేరకు వెంటనే జిల్లాకు పాపన్న పేరు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపా మండల అధ్యక్షుడు పుల్లా రవి, ప్రధాన కార్యదర్శి గైని శ్రీనివాస్, నాయకులు మల్కపురం శ్రీకాంత్, బాల్నె శ్రీనివాస్, చెరుకు భాస్కర్, బత్తిని మల్లేశ్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గౌడ సంఘం అధ్యక్షుడు బైరి బాలరాజు గౌడ్ జనగామ మండలం పెంబర్తిలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. జనగామలో నిర్వహించే ధర్నాకు తరలిరావాలని ప్రజలను కోరారు. నాయకులు అబాల శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, బాలగాని శ్రీనివాస్ గౌడ్, ఆవుల రాజిరెడ్డి, ఆత్మకూరి స్వామి, బుర్రి ఆంజయ్య ముదిరాజు, మహేందర్ ముదిరాజు, వడ్డెర సంఘం నాయకులు గొలుసుల ఎల్లయ్య, దుర్గాచలం, నిడిగొండ వెంకటయ్య, గోపగోని అంజయ్య గౌడ్ పాల్గొన్నారు. కొడకండ్ల మండలం నర్సింగాపురంలో గౌడ ఐక్య సాధన సమితి జిల్లా అధ్యక్షుడు తండ రమేశ్‌గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి పాడిశెట్టి వెంకన్న గౌడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 21 జనగామలో నిర్వహించే దీక్షకు తరలిరావాలని కోరారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

స్టడీ మెటీరియల్‌ను అందిస్తున్న దాతలు

జఫర్‌గడ్, మార్చి 19 : మండలంలోని కూనూరు, తిడుగు పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు దాతలు స్టడీ మెటీరియల్‌ను బుధవారం పంపి ణీ చేశారు. కూనూరు పాఠశాలలోని 54 మందికి రిటైర్డ్ ఉపాధ్యాయుడు సిలంచ రాజేందర్ రూ.15 వేలు విలువైన స్టడీ మెటీరియల్‌ను అందించారు. తిడుగు పాఠశాలలో ఇదే గ్రామానికి చెందిన యువకులు రూ.10 వేల విలువైన స్టడీ మెటీరియల్‌ను అందించారు. కార్యక్రమంలో గోపి, ప్రభాకర్, జెట్టి రవి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326545

CHANGE OF NAME
I, BOKKA SARITHA (New name) resident of H.No: 13-220, Ambedkar Nagar, Hasanparthy, Hanumakonda Dist-506371, Telangana,. Changed my name from JANNU SHALIMA (Old name) W/o JANNU SURENDER to BOKKA SARITHA for all purposes.

WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పల్లెల్లో మళ్లీ గుడుంబా 'కిక్కు'..

- వాడవాడలా వెలిసిన 'బెల్ట్‌షాపులు'
- గుంబనంగా ఎక్సైజ్ శాఖ అధికారగణం
- హైవేపై డాబాల్లో అక్రమ సిట్టింగ్‌లు
- విచ్చలవిడిగా ఎన్‌డీపీ లిక్కర్ సేల్స్?

ఓ పల్లెలో తయారు చేస్తున్న గుడుంబా

జనగామ, మార్చి 19 (నమస్తే తెలంగాణ) : మొన్నటి వరకు గిరిజనతండాలు.. మారుమూల పల్లెల్లో మూలకుపడిన గుడుంబా బట్టీలకు అలుకు పూత పూసి మళ్లీ అగ్గిరాజేశారు. గత బీఆర్ఎస్ పాలనలో గుడుంబా తయారీ, అమ్మకాలపై ఉక్కు పాదం మోపి బట్టీల నిర్వాహకులు, అమ్మకందారులకు పునరావాస పథకం తెచ్చి ఆర్థిక సాయం చేశారు. తద్వారా వారికి భరోసా కల్పించి ఇతర పనులు చేసుకునేలా గత సర్కారు ప్రోత్సహించింది. కాంగ్రెస్ సర్కార్ వచ్చిన ఏడాదిలోపే పల్లెల్లో మళ్లీ గుడుంబా గుప్పుమంటున్నది. తయారీదారులు, అమ్మకందారులు, బెల్ట్‌షాపుల నిర్వాహకులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు అండగా ఉండీ అధికారులను మచ్చిక చేసుకొని అక్రమ దందాను 'అధికారిక' నిర్వహణగా మార్చేయడం ఆందోళన కలిగిస్తున్నది. జిల్లాలో ఓ వైపు బెల్ట్ షాపులు.. మరో వైపు గుడుంబా బట్టీలకు అడ్డూఅదుపు లేకుండా పోతున్నది. కిరాణ కొట్టు మాదిరిగా గ్రామగ్రామాన వెలుస్తున్న బెల్ట్ షాపుల్లోనే గుడుంబా లభ్యమవుతున్నది. ఎక్సైజ్‌శాఖ నిర్లక్ష్యంతో మూలకు పడిన బట్టీల్లో మళ్లీ అగ్గి వెలిగించి ప్రతిరోజూ వందలాది లీటర్ల గుడుంబా తయారు చేసి అక్రమంగా రవాణా చేస్తున్నారు. గుడుంబా తయారీదారులు అధికారులు, స్థానిక నాయకులను మచ్చిక చేసుకొని బెల్ట్ షాపులను ప్రారంభించి అందులోనే గుడుంబా, మద్యం ఏదీ కావాలంటే అదీ అమ్ముతున్నారు. గ్రామాల్లో దళారులు వేలం పాట ద్వారా ఈ దుణాకాలను దక్కించుకుంటున్నారు. మద్యం దుకాణాల నుంచి కొనుగోలు చేసిన ధర కంటే రూ.10 నుంచి రూ.20 వరకు అధికంగా వసూలు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులను స్థానికులు వ్యతిరేకించినా ఫలితం లేకుండా పోతున్నది. మత్తుకు బానిసలుగా మారిన చాలా మంది కిక్కు కోసం గుడుంబా తాగుతున్నారు. దీంతో పలుచోట్ల బెల్ట్‌షాపుల్లో మద్యం తాగిన వారి మధ్య గొడవలు జరిగి దాడులు, ప్రతిదాడులు జరుగుతున్నాయి. మద్యానికి బానిసవుతున్న యువత మత్తులో గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు తెరలేపుతున్నారు.

అడ్డదారుల్లో బెల్లం రవాణా..

జిల్లాలో గుడుంబా వ్యాపారం ఊపందుకోవడంతో కిరాణ దుకాణాల్లో గతంలో నిలిచిపోయిన నల్ల బెల్లం, పటిక ఎక్కడపడితే అక్కడ మళ్లీ లభ్యమై అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, హైదరాబాద్, వరంగల్, తిర్మలగిరి, సిద్ధిపేట, భువనగిరి వంటి పట్టణ ప్రాంతాల నుంచి గుడుంబా తయారీదారులు అర్ధరాత్రులు, తెల్లవారుజామున అడ్డదారుల్లో చిల్పూరు, తరిగొప్పుల, సిద్ధిపేట జిల్లా దూళ్మిట్ట మండలాల్లోని మారుమూల గిరిజన తండాల్లోకి తరలిస్తున్నారు. బెల్లం, పటిక రవాణాను నిలువరించలేక పోతున్న ఎక్సైజ్‌శాఖ నిర్వాకంతో పల్లెల్లో అక్రమ మద్యం, గుడుంబా, బెల్ట్ దుకాణాల దందా అడ్డగోలుగా సాగుతున్నది.

దాబాల్లో మద్యం సిట్టింగ్‌లు..

వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారి వెంట పెంబర్తి నుంచి చిన్నపెండ్యాల వరకు ఉన్న దాబాల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. దాబాల్లో నాన్ డ్యూటీ పెయిడ్ (ఎన్‌డీపీ) లిక్కర్‌ను గోవా, ఢిల్లీ వంటి నగరాల నుంచి తక్కువ ధరకు తెచ్చి కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా దాబాల్లో ఎక్కువ ధరలకు మద్యం విక్రయాలు జరుపుతున్నారు. అధికారులకు తెలిసే ఈ వ్యవహారం అంతా జరుగుతుందని స్థానికులు అంటున్నారు. గుడుంబా మహమ్మారి పేద కుటుంబాల్లో మళ్లీ మంట పెడుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులు తొలగించి, దాబాల్లో అక్రమ మద్యం అమ్మకాలను నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మార్చి 19 : ఇంటర్మీడియట్ ఫస్టియర్ థియరీ వార్షిక పరీక్షలు బుధవారం జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. 11వ రోజు 17 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన కెమిస్ట్రి, కామర్స్ పేపర్–1 పరీక్షకు జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 4214 మంది హాజరుకావాల్సి ఉండగా, 4069 మంది విద్యార్థులు హాజరైనట్లు ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ జిల్లా కన్వీనర్, డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. మరో 145 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 96.56 హాజరు శాతం నమోదైనట్లు తెలిపారు. జనగామలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పరీక్ష తీరును ఇంటర్ పరీక్షల నిర్వహణ జిల్లా కమిటీ చైర్మన్, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పొరపాట్లు జరగకుండా పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ తనిఖీల్లో డీఐఈవో జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

బచ్చన్నపేట, మార్చి 19 : ప్రతి విద్యార్థి తమ జీవన నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని తహసీల్దార్ ప్రకాశ్‌రావు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు, స్పోర్ట్స్ దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ భారతీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సై హమీద్, ఎంఈవో వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రకాశ్‌రావు మాట్లాడుతూ జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని ఆత్మ విశ్వాసంతో సాధించాలని కోరారు. కష్టపడి చదివి పదో తరగతి పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ లలిత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు సుధీర్‌కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీహరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

లింగాలఘనపురం, మార్చి 19 : మండల కేంద్రానికి చెందిన దయ్యాల భిక్షపతి మృతి చెందిన నేపథ్యంలో మృతుడి కుటుంబాన్ని సామాజిక సేవకుడు ప్యాట రవి బుధవారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఏదునూరి వీరన్న, నాయకులు కుంటి రామచంద్రం, చెన్నూరి మల్లేశం, లక్ష్మీ నారాయణ, బెజ్జం అశోక్, టంగుటూరి నర్సయ్య, ప్యాట రాములు, నరేశ్, శివకృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల రూ.83 వేల విలువైన గుట్కాల సీజ్

పాలకుర్తిలో గుట్కాలతోపాటు నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్సై పవన్‌కుమా

స్టేషన్ ఘన్‌పూర్/పాలకుర్తి, మార్చి 19 : డివిజన్ కేంద్రంలో పెద్ద ఎత్తున గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్లు ఎస్సై వినయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పోలీసులతో కలిసి టాస్క్ ఫోర్స్ సిబ్బంది పలు షాపుల్లో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.62 వేలు విలువైన గుట్కా, అంబర్ ప్యాకెట్లను సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. టాస్క్ ఫోర్స్ సిబ్బంది తోపాటు హెడ్ కానిస్టేబుల్ శ్రీను, శంకర్, శ్రీను పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పాలకుర్తి మండలంలో గుట్కాలు విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిచించినట్లు ఎస్సై దూలం పవన్‌కుమార్ తెలిపారు. పాలకుర్తికి చెందిన గల్ల రమేశ్, చిల్పూరు మండలం దేశాయి తండాకు చెందిన భూక్యా సు మన్ హైదరాబాద్‌లోని గుర్తు తెలియని వ్యక్తుల వద్ద తక్కువ ధరకు గుట్కాలు కొనుగోలు చేసి పాలకుర్తి మండలంలో కిరాణం షాపుల్లో ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో వీరి వద్ద నుంచి గుట్కా ప్యాకెట్లు, ఆర్ఆర్, టూబాకో, విమల్, అంబర్ వీఐ, జీకేలతో కలిపి రూ.21 వేలువైన మత్తు పదార్థాలను పట్టుకున్నామని ఆయన వివరించారు.

తానూనాయక్ పోరాటం యువతకు స్ఫూర్తిదాయకం

పాలకుర్తి, మార్చి 19: బంజారాల బిడ్డ జాటోత్ తానూనాయక్ 75వ వర్ధంతిని బుధవారం మండల కేంద్రంలో బంజారా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. తానూనాయక్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ మహేందర్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తానూనాయక్ రజాకార్లను ఎదిరించిన ధీశాలి అని కొనియాడారు. ఆయన పోరాటం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. పాలకుర్తిలో తానూనాయక్ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లకావత్ సురేశ్‌నాయక్, ధరావత్ రాంసింగ్ నాయక్, వెంకట్‌నాయక్, నాగరాజు, ప్రవీన్‌నాయక్, ఆంజనేయులు పాల్గొన్నారు.

'తనపై ఆరోపణల్లో వాస్తవం లేదు'

పాలకుర్తి, మార్చి 19: సోషల్ మీడియాలో తనపై వస్తున్న ఆరోపణలు అవాస్తవని తహసీల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను ఆక్రమాలకు పాల్పడుతున్నానని, తనపై ఏసీబీ ట్రాప్ జరుగుతుం దనడంలో నిజం లేదన్నారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడడం లేదని వివరించారు. తనపై ఆరోపణలు చేసిన వ్యక్తిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు.

నేడు కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

లింగాలఘనపురం/రఘునాథపల్లి, మార్చి 19 : కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో లబ్ధిదారులకు గురువారం మండల కేంద్రాల్లో చెక్కులు పంపిణీ చేయనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను లింగాలఘనపురం, రఘునాథపల్లి తహసీల్దార్లు రవీందర్, మొహిసిన్ వేర్వేరుగా బుధవారం వెల్లడించారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తారని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఐ కిశోర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పాలకుర్తి, మార్చి 19: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని గూడూరు శివారు జానకీపురంలో జరిగింది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. జానకీపురానికి చెందిన గడ్డం చిన్నయాకయ్య(51) మంగళవారం రాత్రి గూడూరులోని ఓ ఫంక్షన్‌కు హాజరైన అనంతరం తిరిగి జానకీపురం బైక్‌పై వెళ్తున్నాడు. మార్గ మధ్యలో అదుపు తప్పి పడిపోయి మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంతో దళిత సంఘాల సంబురాలు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

నర్మెట/దేవరుప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 19: ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడంతో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు బుధవారం నర్మెటలో సంబురాలు జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పటాకులు కాల్చారు. రాష్ట్ర నాయకుడు చుంచు రాజు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్, జిల్లా ఉపాధ్యక్షుడు కొంపెల్లి అంబేద్కర్, కంతి చరణ్‌కుమార్, ఇరుగు కృష్ణమూర్తి, బిచ్చాల వంశీ పాల్గొన్నారు. మరోవైపు దేవరుప్పుల మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ నేతృత్వంలో పాలాభిషేకం చేశా రు. ఈ కార్యక్రమం లో నాయకులు జోగు సుదర్శన్, ఉప్పల సామ్రాట్, జేరిపోతుల కిష్టయ్య, జోగు కిరణ్, చింత సురేశ్, జోగు మల్లయ్య, బాసిపాక మధు, గువ్వల ఎల్లయ్య, రామ్‌చరణ్, రోహిత్, అజయ్, ప్రభాకర్, యాదగిరి పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో దళిత సంఘాల నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఎస్సీల రిజర్వేషన్‌ను 18 శాతానికి పెంచాలని కోరారు. జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతిమాకుమార్, ఎడ్ల వెంకటస్వామి మాట్లాడుతూ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గుర్రం నవీన్, మంద శ్రీను, చాడ ఏలియా, సింగపురం వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ గుర్రం రాజు, కనకయ్య , చింత ఎల్లయ్య, తాటికొండ వినయ్, నలిమెల నాగరాజు, గుర్రం అశోక్, మహేందర్, శ్యాం, సమ్మయ్య, ప్రేమ్ పాల్గొన్నారు.

తరిగొప్పుల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

తాటికొండలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకుని సాకారం చేసుకోవాలి

మాధాపురంలో టీచర్లతో పదో తరగతి విద్యార్థులు

దేవరుప్పుల, మార్చి 19: విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాకారం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు వీరగోని రమేశ్ అన్నారు. మండలంలోని మాధాపురం ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులతో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. రమేశ్ మాట్లాడుతూ పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉన్నత చదువులకు వెళ్లాలని కోరారు. ఉపాధ్యాయులు మాధవి, వంగ శివలింగం, పసునూరి సోమరాజ్, రాయబారపు అశోక్, భైరి అశోక్, సలాది సత్తయ్య, వెంగళదాస్ కవిత పాల్గొన్నారు.

తరిగొప్పలలో..

తరిగొప్పుల : మండల కేంద్రంలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బానోత్ రవీందర్ నేతృత్వంలో టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఎంఈవో నెలుట్ల జానకి మాట్లాడుతూ పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఉపాధ్యాయులు చిరంజీవి, పాలెపు విజయ, గాదె జోసఫ్ బేబి, తాటిపల్లి పద్మ, ఆవుల ఆమర్‌నాథ్, దొంతుల శ్రీనివాస్, నాగమణి, మారోజు కవిత, నాగవెల్లి అనిత, తేజావత్ శ్రీనివాస్, పుప్పాల సుమలత, కుమారస్వామి పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని తాటికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే విద్యార్థులు లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్ర, రంజిత్‌కుమార్, మురళి, పీడీ గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి, రుద్రమదేవి, శ్రీనివాస్, రవీందర్, సలావుద్దీన్, వీర బ్రహ్మం, కృపమ్మ, జగదీశ్వర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన వడ్డెర సంఘం నేత

కవితకు పుష్పగుచ్ఛం ఇస్తున్న మధుకర్

బచ్చన్నపేట, మార్చి 19 : మండలంలోని కట్కూర్‌కు చెందిన వడ్డెర సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లపు మధుకర్ బుధవారం హైదరాబాద్‌లో జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. మధుకర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడిన వడ్డెరుల సమస్యలపై శాసనమండలిలో ప్రస్తావించి వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్‌లో వడ్డెరలకు ప్రాధాన్యమివ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనికి కవిత సానుకూలంగా స్పందించినట్లు ఆయన వెల్లడించారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలి : సీఐ

దేవరుప్పుల, మార్చి 19: విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక విజ్ఞానాన్ని పుణికిపుచ్చుకుని సైబర్‌క్రైమ్‌లాంటి నేరాలపై అవగాహన కలిగి ఉండాలని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సాయి ప్రశాంతి విద్యానికేతన్‌లో బుధవారం విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేరగాళ్లు మాయమాటలు చెప్పి సెల్‌ఫోన్ ద్వారా బ్యాంకు అకౌంట్ సమాచారం సేకరించి డబ్బులు కాజేస్తారని, ఫైనాన్స్ పేర మోసం చేస్తారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణం మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగమేనన్నారు. దీనిపై అవగాహన పెంచుకుని తల్లిదండ్రులకు, స్థానికులకు విద్యార్థులకు వివరించాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సృజన్‌కుమార్, పాఠశాల కరెస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పట్టించుకోని పాలకుర్తి ఎమ్మెల్యే

దేవరుప్పుల, మార్చి 19: సాగునీరందక పాలకుర్తి నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో పంటలు ఎండిపోతే స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి పట్టించుకోకపోవడం సరైంది కాదని కాంగ్రెస్ నేత, ఉస్మానియా విద్యార్థి జేఏసీ నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేవాదుల జలాశయాల ఆధారంగా రైతులు పంటలు సాగు చేస్తే సకాలంలో కాల్వల ద్వారా నీరు విడుదల చేయలేదని తెలిపారు. ఈ విషయంలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. గత ఏడాది ఇదే పరిస్థితి తలెత్తగా మ